జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం


గురువారం | 10 | సెప్టెంబర్ | 2026 • పేజీలు : 7


## కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో
# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**కల్లూరు, సెప్టెంబర్ 09 : ప్రజాజ్యోతి** కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి ప్రముఖ సాహితీవేత్త స్వాతంత్ర్యసమరయోధుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన రచనలు కవిత్వం ద్వారా ప్రజా సమస్యలు సామాజిక అసమానతలు ప్రజాస్వామ్యం విలువలను సమాజం ముందుకు తీసుకు వచ్చారని అన్నారు. తెలంగాణ భాష సంస్కృతి ప్రజల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాళోజీ సాహిత్యం

మిగతా 2 లో...



**బోనకల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి ):** కమర్షియల్ సిలిండర్ బ్లాక్ దందా రోజురోజుకు బోనకల్ మండల కేంద్రంలో జోరుగా సాగుతున్నది.బోనకల్ మండల కేంద్రంలో వంట గ్యాస్ సిలిండర్ ప్రైవేట్ వ్యక్తులు బ్లాక్లో జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు. మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి కస్టమర్ల దగ్గర నుంచి సుమారు 30 నుండి 40 పుస్తకాలు వసూళ్లు చేసుకుని ప్రతిరోజు గ్యాస్ కంపెనీకి వెళ్ళటం ఆ 40 మంది దగ్గర నుంచి వారి ఫోన్ నెంబర్లు తీసుకోవడం వారీ ఫోన్ నెంబర్ తోనే గ్యాస్ బుకింగ్ చేసి గ్యాస్ కంపెనీకి వెళ్లి ఆన్లైన్ చేపిచ్చి ఓటిపి రాగానే వెంటనే కస్టమర్లకు ఫోన్ చేసి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసుకొని బయటకు వచ్చి 1500 నుండి 1600 వరకు బ్లాక్లో అమ్మకాలు జరుగుతున్నట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. దీనితో కస్టమర్లకు చాలా ఇబ్బందికరంగా

మిగతా 2 లో...

# బ్లాక్ లో గ్యాస్ సిలిండర్ దందా

- మండల కేంద్రంలో ఓ వ్యక్తి అదే అతని వ్యాపారం
- కస్టమర్ల దగ్గర నుంచి గ్యాస్ పుస్తకాలు వసూలు చేసుకోవడం ఆయన నైజం
- రోజుకు 5 నుండి 6 గ్యాస్ సిలిండర్లు బ్లాక్ లో పక్కదారి
- ప్రతిరోజు గ్యాస్ కంపెనీలో ఆయన కనపడాల్సిందే
- కస్టమర్ల బుక్కుతో గ్యాస్ బుక్ చేసుకోవడం
- ఓటిపి కోసం కస్టమర్లకు ఫోన్ చేయడం
- అంతే గ్యాస్ బండ డెలివరీ అయినట్లే
- అదే గ్యాస్ బండ 1500 నుండి 1600 వరకు బ్లాక్ లో అమ్మకం
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

  గతేడాదితో పోలిస్తే రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

  మున్నేరు వద్ద నీటి లభ్యత లేనందున పరిస్థితులకు అనుగుణంగా నిమజ్జన ప్రాంతాలను ఎంపిక చేయాలి
- నిమజ్జన రూట్ మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్ వివరాలను ముందుగానే ప్రకటించాలి
- గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** గణేష్ నవరాత్రి ఉత్సవాలు,వినాయక విగ్రహాల నిమజ్జనం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో

మిగతా 2 లో...

# దళితుల ఆత్మగౌరవంపై దాడి

- బీఆర్ఎస్ తీరుపై జిల్లా కాంగ్రెస్ ఫైర్
- బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని రుజువైంది
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ధ్వజం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనమండలి సభ్యుడు తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళిత వర్గాల నాయకులు ఎర్రవల్లిలో నిరసన తెలిపిన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేయడంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటనపై ఆయన స్పంది స్తూ.. బీఆర్ఎస్ పార్టీ నిజస్వరూపం

మిగతా 2 లో...



# దొరలకు దళితులు అంటే అంత అలుసా..!!

- డాక్టర్ మట్టా
- అంబేద్కర్ విగ్రహ వద్ద నిరసన



**సత్తుపల్లి సెప్టెంబర్09(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో ని దళితులను అవమాన పరుస్తున్న కే.సీ.ఆర్ బి.ఆర్.ఎస్ నాయకుల తీరుపై బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం అధిక సంఖ్యలో దళిత సంఘాలు కూడి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణం వద్ద ఎమ్మెల్సీ తాత మధు, అసెంబ్లీ స్పీకర్ దళిత నేత గడ్డం ప్రసాద్ ను అవమానపరిచిన ఘటన పట్ల, తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాలు నిరసన తెలుపుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి వద్ద పాల్గొని నిరసన తెలుపగా, వారు వెళ్ళిన వెంటనే తెలంగాణ రాష్ట్ర యావత్తు దళిత ప్రజలను అవమాన పరుస్తూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపు నీళ్లతో

మిగతా 2 లో...

## కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల్లో చైతన్యం సామాజిక బాధ్యత న్యాయం పట్ల అవగాహన కల్పించిందన్నారు ఆయన ఆశయాలు ప్రజాసేవ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ లో గ్యాస్ సిలిండర్ దందా



(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నట్లు పలువురు అంటున్నారు. ప్రతిరోజు ఆయన గ్యాస్ కంపెనీకి వెళ్లాల్సిందే. రోజుకు 5 నుండి 6 గ్యాస్ సిలిండర్లు బ్లాకులో అమ్మకాలు జరిపి కస్టమర్లకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.. అన్నీ తెలిసిన కూడా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై పలు అనుమానాలు వస్తున్నాయి. ఎల్లప్పుడూ అతని ఇంట్లో గ్యాస్ సిలిండర్లు ఒకటి రెండు నిండు బండలు నిలువ ఉండాల్సిందే.. ఎందుకంటే ఆయన పని ఆయన వ్యాపారం అదే.. కస్టమర్ల దగ్గర నుండి పుస్తకాలు తీసుకొని ఇతను గ్యాస్ బుక్ చేసుకోవడం తరవాత కస్టమర్లు గ్యాస్ అయిపోతుందని ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తకుండా ఉండటం ఈయనకు ఉన్న అలవాటే.. దీనితో కస్టమర్లు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామంలో బహిరంగంగా చర్చించుకుంటున్నారు. రోజు రోజుకు గ్యాస్ సిలిండర్ల బ్లాక్ దందా బోనకల్ లో రోజురోజుకు మితిమీరుతుందని పలువురు బహిరంగంగానే అంటున్నారు. కస్టమర్ల దగ్గర నుండి పుస్తకాలు వసూలు చేసుకోవడం బ్లాక్ లో అధిక రేట్లకు సిలిండర్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.? గ్యాస్ కోసం ఫోన్ చేస్తే చాలు 10 నిమిషాల్లో మీ ఇంటికి గ్యాస్ వస్తుందని చెప్పి వెంటనే గ్యాస్ కంపెనీ కాడికి వెళ్తాడు. వెళ్లగానే అక్కడే ఉండి పుస్తకాలు తీసుకున్న కస్టమర్లతో ఆన్లైన్ చేపిస్తాడు. అంతే వెంటనే ఓటిపి వస్తుంది ఓటిపి చెప్పమని అడుగుతాడు. ఓటిపి చెప్పడంతో గ్యాస్ సిలిండర్ బండ వచ్చేస్తుంది. అతని వల్ల గ్యాస్ పుస్తకాలు ఇచ్చిన కస్టమర్లు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. వెంటనే ఈ బ్లాక్ గ్యాస్ దంద చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. అధికారులు అతనిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.?

## దొరలకు దళితులు అంటే అంత అలుసా...!!



(మొదటి పేజీ తరువాయి...)

ఆ ప్రాంతాన్ని శుద్ధి చేయడం పట్ల ఆ సంఘటనను తీవ్రంగా ఖండించారు. బి.ఆర్ అంబేద్కర్ భవనానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ ఓసి సంఘాలు ప్రజలు విద్యార్థులు ఎన్ ఎస్ యు ఐ విభాగం, కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేశారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు తాత మధు, మాజీ ఎమ్మెల్యే దళితుల పట్ల వారు చూపిస్తున్న వివక్షతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు , గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,వివిధ దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఘనంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు, ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు .ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉందని, గతేడాది ఖమ్మం నగర పరిధిలోనే 1,000కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగిన నేపథ్యంలో ఈ ఏడాది నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.మున్నేరు బ్రిడ్జి వద్ద ప్రస్తుతం అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో లేనందున నిమజ్జనంకు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అనువైన ప్రాంతంలో ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, పోలీస్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవరించాలని కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను, సమాచారాన్ని ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీలు, అధికారులు సమన్వయంతో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమాచారం ప్రతి ఒక్కరికీ ముందుగానే చేరేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఏటా జరిగే కార్యక్రమమేనన్న కారణంతో నిర్లక్ష్యం చేయకుండా,పరిస్థితులకు అనుగుణంగా మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రాకపోకలు సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అన్నారు.

**రూట్ మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్ పై ముందస్తు ప్రచారం:**

వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన రూట్ మ్యాప్ ను ముందుగానే సిద్ధం చేసి ప్రజలకు, ఉత్సవ కమిటీలకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ట్రాఫిక్ డైవర్షన్ అడ్వైజరీని సెప్టెంబర్ 20వ తేదీ సాయంత్రానికల్లా విడుదల చేయాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిమజ్జన పాయింట్లపై తుది నిర్ణయం తీసుకోవాలని,నిమజ్జనం సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన సంఖ్యలో ప్లాట్ ఫారాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రూట్ మార్పులకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇంటర్నెట్, టీవీ కేబుల్స్ తదితర వాటిని అవసరమైన చోట్ల సర్దుబాటు చేసి, విగ్రహాల తరలింపునకు ఎలాంటి ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.నిమజ్జన రూట్ లో రహదారి మరమ్మతు పనులు ఉంటే వెంటనే చేపట్టి పూర్తిచేయాలని, నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు.

**విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు:**

గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లైన్ మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వయంగా అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకొని ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగల వల్ల ఎలాంటి విద్యుత్ షాక్ ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గణేష్ మండపాల్లో షార్ట్ సర్క్యూట్ కు అవకాశం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

**నిమజ్జన పాయింట్ల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు:**

జిల్లాలోని ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద అవసరమైన బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విగ్రహాల తరలింపు సమయంలో అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించాలని,జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే సమన్వయం చేసుకుని వారికి షిఫ్టుల వివరాలు తెలియజేయాలని అన్నారు.వైద్య,

**పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి:**

ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని, మందులు తదితర అత్యవసర వైద్య సామగ్రిని సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రతను పర్యవేక్షించాలని అన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి మండపంలో చేపట్టిన ఏర్పాట్లు, అవసరమైన భద్రతా చర్యల వివరాలను ముందుగానే తెలుసుకోవాలని సూచించారు.ప్రతి గణేష్ మండపం వద్ద పోలీస్, ఫైర్,విద్యుత్, హెల్త్ తదితర అత్యవసర సేవల అధికారుల సంప్రదింపు వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయాలకు అనుమతి ఇవ్వకూడదని, మద్య నిషేధాన్ని కట్టు దిట్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా,సురక్షితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్,రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసాచారి,ఇరిగేషన్ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.రామారావు, స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె.జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ డోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- **ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ**




మధిర ప్రజా: జ్యోతి విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ల మంజూరీలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. బుధవారం మధిరలో పట్నంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ భవన్లో ఏఐఎస్ఎఫ్ మధిర మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ముందుగా మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం నుండి ఆర్ వి కాంప్లెక్స్ మీదగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఎంప్లాయిస్ యూనియన్ భవన్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎస్ శ్వేతా అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడపల్లి లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల్లో సమస్యలు విలయ తాండవం చేస్తుంటే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రైవేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని లేనిపక్షంలో మంత్రుల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 19న ఖమ్మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా , ఉగ్గం సురేష్ జిల్లా నాయకులు ఎంగల ఉజ్వల చరణ్ ఏఐఎస్ఎఫ్ మధిర మండల కన్వీనర్ కళ్లెం అశోక్ మండల నాయకులు ముదుపల్లి గోపి ఎన్ వెంకటేశ్వర్లు ముఖేష్ ఆకాష్ లక్ష్మణ రాజు యశ్వంత్ అక్షిత సత్య నందిని ప్రియాంక గోపి శ్రీ జెస్సి పాల్గొన్నారు.

## దళితుల ఆత్మ గౌరవంపై దాడి

(మొదటి పేజీ తరువాయి...)

మరోసారి బయటపడిందని, బీఆర్ఎస్ అనేది పక్కా దళిత వ్యతిరేక పార్టీ అని విమర్శించారు.కెసిఆర్ ఫాంహౌస్ డైరెక్షన్ తోనే దళిత నాయకులు నిరసన తెలిపిన రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని, ఇది సమాజం సిగ్గుపడాల్సిన విషయమన్నారు.దళితులు కాలు పెట్టిన చోటును శుద్ధి చేయడం ఏంటి? ఇది నేరుగా దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి.ఆధునిక సమాజంలో ఇంకా బతికున్న అంటరానితనానికి ఇది పరాకాష్ట. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ముందు ఇలాంటి ఫ్యూడల్ భావజాలం చెల్లదు" అని నూతి సత్యనారాయణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.స్పీకర్ లాంటి ఉన్నత రాజ్యాంగ పదవిలో ఉన్న దళిత బిడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా,దానికి మద్దతుగా దళితుల నిరసన ప్రదేశాన్ని శుద్ధి చేయడం బీఆర్ఎస్ అహంకారానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ నాయకుల పోకడ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ ఘటనపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తగిన కార్యాచరణను త్వరలో ప్రకటిస్తుందని ఆయన తెలిపారు.

# గణేష్ మండపాల వివరాలు పోలీస్ పోర్టలో ఆన్లైన్ లో నమోదు చేయాలి

- ముందస్తు సమాచారం ఆధారంగా సమర్థవంతమే పోలీసు బందోబస్తు
- గణేష్ ఉత్సవాలలో నిబంధనలు తప్పనిసరి
- కూసుమంచి ఎస్ఐ నాగరాజు




**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** గణేష్ మండపాల ఏర్పాటు నిర్వాహకులు కమిటీ సభ్యులు మండపం ప్రాంతం నిమజ్జనం వాహనాల తదిత వివరాలు నిర్వాహకులు పోలీస్ పోర్టల్ టిఎస్ పోలీస్ జి ఓ వి ఇన్ ఆన్లైన్ పోర్టల్ ముందస్తు నమోదు చేసుకోవాలని కూసుమంచి ఎస్ఐ నాగరాజు సూచించారు..ప్రజలందరూ గణపతి నవ రాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సోదరి భావంతో శాంతియుత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కూసుమంచి ఎస్.ఐ నాగరాజు సూచించారు. బుధవారం ఆయన ప్రకటంలో మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ప్రజలు భద్రత శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వహణ మండపం ఏర్పాటు చేయడం ముందుగానే పోలీసులకు సమాచారం అందించటంతో పాటు పోలి శాఖ రూపొందించిన ఆన్లైన్ పోర్టల్ మండపానికి సంబంధించిన వివరా లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాల ని తెలిపారు.ఉత్సవ సందర్భంగా భద్ర త, బందోబస్తు ఏర్పాటుకు ఈ వివరా లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు పోర్టల్**

ఆన్లైన్ మండప వివరాలు నమోదు చేసిన అనంతరం దరఖాస్తు వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అందజేయాలని ఎస్ఐ సూచించారు. మండపాలను ప్రధాన రహదారులు బజార్ రవాణా మార్గాలు అత్యవసర వాహనాలు రాకపోవడం ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేయరాదని వారు ఆయన అన్నారు. విద్యుత్ శాఖ అనుమతిలోనూ విద్యుత్ కలెక్షన్ తీసుకోవాలని వారు అన్నారు. మండపాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు తగిన భద్రత చర్యలు చేపట్టాలని 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రత ఏర్పాటు చేసుకోవాలని వారు తెలిపారు. కనీసం మండపాలకు జియో టాకింగ్ చేయాలని పేర్కొన్నారు. ఉత్సవాలు సందర్భంగా డీజే లకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. .పోలీసు అనుమతితో నిబంధనలకు లోబడి, పరిమితి శబ్దాలతో స్పీకర్ మాత్రమే వినియోగించుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు వినియోగించరాదని తెలిపారు. చిన్నారులు వృద్ధులు దగ్గర్లో ఇబ్బంది కలిగించే విధంగా పరిమితి మించి శబ్దాలు వినియోగించరాదని వారు పేర్కొన్నారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని కోరారు. నిర్ణీత సమయంలో పై నిమర్జనం శోభ యాత్రని నిర్వహిస్తూప్రజలకు ఇతర వాహనాలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. శోభాయాత్రలో టపాసాలు పేల్చడం డీ జే లు ఏర్పాటు చేయటం నిషేధమని వారు తెలిపారు. యాత్రలో పాల్గొనేవారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ట్రాఫిక్ ఆటంకం కలిగించే విధంగా వాహనాలు రహదారులపై నిలిపివేయరాదని సూచించారు. నిమజ్జనం ప్రాంతాల్లో పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తులపై పోలీసు నిరంతరం నిఘ ఉంటుందని ఎస్ఐ తెలిపారు.. శాంతి భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ప్రజలకు అనుమానస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కూసుమంచి ఎస్ఐ నాగరాజు సూచించారు.

# ఉరి వేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**సత్తుపల్లి సెప్టెంబర్09(ప్రజా జ్యోతి)** ఉరి వేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గంగారం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ ఐ కవిత తెలిపిన వివరాలు ప్రకారం తమ్మిశెట్టి శ్రీ చరణ్ రెడ్డి (19)ఇంటర్ చదువుతున్నాడు. కాలేజీకి వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉండటంతో ,తల్లిదండ్రులు మందలించగా, ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి జై చంద్ర రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- సిఐ ఎన్.సాగర్, ఎస్ ఐ బి గోపి



**కారేపల్లి, సెప్టెంబర్ 09, ప్రజా జ్యోతి:** మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సింగరేణి సిఐ ఎన్ .సాగర్, ఎస్ ఐ బి గోపి అన్నారు. బుధవారం సింగరేణి సర్కిల్ కార్యాలయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, డీజేల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముందుగా కమిటీ ఏర్పాటు చేసుకోవాలి, ఆ కమిటీ సభ్యులు తప్పకుండా పోలీస్ వారి అనుమతి కోసం ఆన్లైన్లో ఇంటిమేషన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, అలా నమోదు చేసుకున్న వారి వద్దకు పోలీసు వారు వచ్చి జియో టాగ్ చేస్తారు. అలా చేయటం వల్ల శాంతిభద్రతల పరిరక్షణకు సులువుగా ఉంటుందని వారు అన్నారు. విగ్రహాలు పెట్టే స్థలములో స్థలదాత అనుమతి తప్పకుండా తీసుకోవాలి. ముఖ్యంగా కరెంటు జాగ్రత్తలు, కరెంటు వారి అనుమతులు తప్పక పాటించాలి. ముఖ్యంగా నవ రాత్రి సమయంలో పూజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. పూజలు కాకుండా ఇతర అశ్లీల, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన సో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ముఖ్యంగా డీజే లకు ఎలాంటి అనుమతి లేదు. రెండు బాక్సులతో నవరాత్రి ఉత్సవాలు, ఊరేగింపు నిర్వహించుకోవచ్చు అని వారు సూచించారు. ఈ గణేష్ నవరాత్రులలో, నిమజ్జనం రోజు ఎలాంటి వర్గ, రాజకీయ, కుల,మత, తారతమ్యాలు చూపించవద్దు, ఎలాంటి అల్లర్లకు అవకాశం కల్పించినచో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో చెరువులలో, వాగులలో నీటి నిలువలు, నీటి పారకం లేని కారణంగా విగ్రహాలు చిన్న సైజువి ఏర్పాటు చేసుకొని నిమజ్జనం అయ్యే విధంగా చూసుకోవాలని వారన్నారు. నిమజ్జనం తప్పక సాయంత్రం 8 గంటల లోపు నిమజ్జనం చేయాలి, అటుతరువాత చేసినసో గొడవలకు ఇతరత సమస్యలకు అవకాశం కల్పించిన వారు అవుతారు, అలా చేసినచో కమిటీ వారిపై చట్టపరమైన చ ర్యలు తీసుకోవడం జరుగుతుందని, వినాయక విగ్ర ము పెట్టిన దగ్గర నుంచి నిమజ్జనం వరకు అక్కడ పూర్తి బాధ్యతలు కమిటీ వారిది ఉంటుందని వారు అన్నారు. పోలీసు వారు ప్రతి రోజు మండపాల పర్యవేక్షణ చేస్తామని పోలీసు వారికి ఉత్సవ కమిటీ వారు సహకరించాలని వారు పేర్కొన్నారు.

# కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జక్కుల ఎన్నిక

- పలువురు నాయకుల అభినందనలు






**బోనకల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన జక్కుల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని రాజబహదూర్ గౌర్ హాల్, మద్దుంభవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల సాధన, రైతాంగ ప్రయోజనాల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జక్కుల రామారావును రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రామారావు ఎన్నిక పట్ల సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పశ్య పద్మ, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, యం గల ఆనందరరావు లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కుల రామారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కౌలు రైతులకు రుణ సౌకర్యం, సాగు భద్రత, పంటలకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. కౌలు రైతుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ వారి ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# నిరుపేదల నోముల్లో వెలుగు నింపిన సీఎం రేవంత్ రెడ్డి...డాక్టర్ మట్టా

- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో కరపత్రం విడుదల
- అభివృద్ధే ఆయుధంగా కొత్తూరు గ్రామపంచాయతీ





**సత్తుపల్లి సెప్టెంబర్09(ప్రజా జ్యోతి )** నియోజవర్గంలోనే మొదటిసారిగా సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలను ముద్రించిన కరపత్రాలను బుధవారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద విజయకుమార్ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామానికి సుమారు రూ.6కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. రూ.80లక్షలతోసిసి రోడ్లు, డ్రైన్లు, కొత్త 11కెవి విద్యుత్ లైన్ల కోసం రూ.15 లక్షలు, నెలకు గృహ జ్యోతి కింద రూ.24 లక్షలు సబ్సిడీ వస్తుండగా ఇప్పటివరకు రుణమాఫీ కింద రూ.36 లక్షలు ఇవ్వగా 67మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా గృహప్రవేశాలు దాదాపు పూర్తయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వీరిలో 50 మందికి రూ.లక్ష చొప్పున రూ. 5లక్షలు ఇవ్వగా కొత్తగా 64 మందికి రేషన్ కార్డులు అందగా ఒక వి ఓ బిల్డింగు నిర్మాణంలో ఉందని, 107 మందికి సన్న బియ్యం రేషన్ కార్డ్ ద్వారా అందుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో నిరుపేదలు కరెంటు బిల్లు తట్టుకోలేక కనెక్షన్ కూడా కట్ చేసేవారని, ఆ ఇబ్బంది లేకుండా ప్రతి నిరుపేద ఇంట్లో వెలుగుల్లో నింపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. ఫంక్షన్లకు అబ్బాయిలకు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుకునే రోజులు కాంగ్రెస్ పాలల్లోనే అందినాయని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటున్నారు అనటానికి ఉచిత బస్సు ఏ కారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,పాలకవర్గ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళోజీకి ఘన నివాళి

- మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** అన్యాయాన్ని ఎదిరిస్తే.. నా గొడవకు సంతృప్తి, న్యాయం అంతరిస్తే, నా గొడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించి నోడు నాకు ఆరాధ్యుదుడు అని సగర్వంగా చాటి చెప్పిన ప్రజాకవి నిత్య చైతన్య మూర్తి కాళోజీ అని కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో బుధవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజలకు అనుగుణంగా రచనలు చేసి తెలంగాణ భాషకు యాసకు ప్రాణం పోసిన కాళోజీ ఆశయాలను ప్రతీ ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## దివ్యాంగుల ఉపకరణాల ఎంపిక శిఖరం

- హాజరైన జిల్లా ఐ ఈ సీఎంఓ ప్రవీణ్ కుమార్



**బోనకల్, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో దివ్యాంగ విద్యార్థులకు బుధవారం ఉచిత సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించారు. అలింకో సంస్థ , సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఖమ్మం వారు బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకారణాల పంపిణీకై ప్రత్యేక శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను జిల్లా ఐఈ సీఎంవో ప్రవీణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరానికి ఐదు మండలాలకు (ఎర్రుపాలెం, మధిర,బోనకల్, చింతకాని, వైరా )చెందిన దివ్యాంగ విద్యార్థులకు ఈ శిబిరం ను నిర్వహించారు. ఐఈ సిఎంఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం శారీరక, మానసిక,వినికిడి, దృష్టిలోపాలు ఉన్న 18 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారి అవసరాలకు తగిన ఉపకరణాలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఎంపిక చేసిన వారికి జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రత్యేక కార్యక్రమంలో ఉపకరణాల పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ శిబిరం లక్ష్యం దివ్యాంగ విద్యార్థుల చదువుకు, వారి స్వయం సమృద్ధికి తోడ్పడడమే అని అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ... అలింకో సంస్థకు చెందిన నిపుణులైన వైద్యులు, సాంకేతిక బృందం విద్యార్థులను పరిశీలించి వారికి అవసరమైన ఉపకరణాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వీరికి వీల్ చైర్లు, త్రిచక్ర వాహనాలు, వినికిడి యంత్రాలు, ఖాళీ జైపర్లు, బ్రెయిలీ కిట్లు,వైట్ స్టిక్స్, ప్రత్యేక సాధనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ... అలింకో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ శిబిరంకు వచ్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తగిన సౌకర్యాలు, భోజన ఏర్పాట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఐఈ ఆర్పి పుల్లారాణి పరిశీలించారు. నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా మండలాల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, కౌంటర్ల వద్ద ఐఈఆర్పిలను, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను కేటాయించారు. ఈ కార్యక్రమం శిబిరంలో ఐదు మండలాల నుండి ఉచిత సహాయ ఉపకరణాల కోసం 103 మంది నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల దివ్యాంగ విద్యార్థులు,తల్లిదండ్రులు, ఐఈఆర్పిలు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్, ఫిజియోథేరపిస్టులు, కేర్ గీవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

**కల్లూరు, సెప్టెంబర్ 09:** **ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామ సర్పంచ్ కంచ పోగు సుజాత శిబిరాన్ని ప్రారంభించారు.38 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా వైరా పశువర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ పశువులకు సకాలంలో వైద్యం అందించడంతో పాటు గర్భం దాల్చిన అనంతరం మూడు నెలల్లో పరీక్షలు చేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు రైతులు క్రమం తప్పకుండా వైద్యం పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల పశు వైద్యాధికారి డాక్టర్ మమత, మండలం పరిషత్ అభివృద్ధి అధికారి డి చంద్రశేఖర్, గోపాల మిత్రాపరవేక్షకులు టి వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్, బి వెంకటేశ్వర్లు, అప్పారావు కోటేశ్వరరావు విజయ్ కుమార్, శివకృష్ణ, హనుమంతరావు, పి వెంకటేశ్వర్లు, రమేష్, భాస్కర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు



# రైతుల కష్టాలకు కరెంట్ షాక్‌కు చెక్!

- 25 మోటర్ల భారంతో ఐదేళ్లుగా ట్రిప్పింగ్
- రైతుల విజ్ఞప్తికి విద్యుత్ శాఖ తక్షణ స్పందన
- 100 కేవీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
- కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చొరవతో సమస్య పరిష్కారానికి వేగం
- ఏడీఈ పి. వెంకట్ కృషికి రైతులు అభినందనలు





**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి**

రైతుల సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించడంతో కూసుమంచి మండల కేంద్రంలోని వ్యవసాయ రైతులకు ఊరట లభించింది. ఐదేళ్లుగా రైతులను వేధిస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి 100 కేవీ సామర్థ్యం కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ను ఏర్పాటు చేశారు.

**25 మోటర్ల భారంతో నిత్యం ఇబ్బందులు**

మండల కేంద్రంలోని నెల్లూరి చిన్న బసవయ్య వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై సుమారు 25 వ్యవసాయ మోటర్ల భారం ఉండటంతో తరచూ విద్యుత్ ట్రిప్పింగ్, ఫ్యూజులు కొట్టేయడం, అధిక లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్‌పై ఒత్తిడి వంటి సమస్యలు ఎదురయ్యేవి. దీంతో రైతులు పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, చెరువుల్లో నీటి లభ్యత కూడా అంతంతమాత్రంగా ఉండటంతో బోర్లపై ఆధారపడుతున్న రైతులకు విద్యుత్ సరఫరా అత్యంత కీలకంగా మారింది. ఈ సమయంలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడటంతో పంటలను కాపాడుకోవడంపై రైతుల్లో ఆందోళన నెలకొంది.

**సమస్యను మంత్రి దృష్టికి. అధికారుల తక్షణ స్పందన**

రైతులు తమ ఇబ్బందులను జేఎల్‌ఎం బాలాజీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏడీఈ పి. వెంకట్, ఏఈ అబ్దుల్ ఖాదీర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను వివరిస్తూ కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌తో పాటు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చొరవతో విద్యుత్ శాఖ అధికారులు కూడా సమస్యను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలకు ఉపక్రమించారు. రైతుల సాగుకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశంతో 100 కేవీ సామర్థ్యం కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ను మంజూరు చేశారు.దీంతో ఐదేళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో మిగిలిన రైతులపై కూడా విద్యుత్ లోడ్ భారం తగ్గే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**స్థలం ఇచ్చిన ఆదెపు శ్రీనుకు ప్రత్యేక అభినందనలు**

కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఆదెపు శ్రీను అందించడం రైతులకు మరింత ప్రయోజనకరంగా మారింది. రైతుల అవసరాన్ని గుర్తించి స్థలం అందించినందుకు ఆయనకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

**అధికారులకు రైతుల కృతజ్ఞతలు**

తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేసిన జేఎల్‌ఎం బాలాజీకి, సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపిన ఏడీఈ పి. వెంకట్, ఏఈ అబ్దుల్ ఖాదీర్, లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్యతో పాటు విద్యుత్ శాఖ సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ అంతరాయాల వల్ల పడుతున్న ఇబ్బందులు తొలగాయి. కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌తో ఇక సాగునీటి విషయంలో ఇబ్బందులు తగ్గుతాయని ఆశిస్తున్నాం అంటూ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## బయో ప్లాక్ విధానంలో చేపల సాగు పెంపకంపై మత్స్యకారులకు శిక్షణ తరగతులు

- పాలేరు మత్స్య పరిశోధన కేంద్రం డాక్టర్ ఎం శ్యాంప్రసాద్ శాస్త్రవేత్త



**పాలేరు ఆర్.సీ సెప్టెంబరు 9 ప్రజా జ్యోతి** మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మత్స్య రైతులకు జరుగుతున్న బయోప్లాక్ విధానంలో చేపల సాగు అను అంశంపై 2వ రోజు మత్స్యకారుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగులో బ్లోయర్స్ బ్లోయర్స్ ద్వారా వచ్చే ఏరియేషన్ యొక్క ప్రాముఖ్యతను గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ బయోఫ్లాక్ విధానంలో వాడే వివిధ రకాల ట్యాంకులలో నీటి ఘన పరిమాణం కొలుచుట గురించి, బయోఫ్లాక్ ప్రిపరేషన్ గురించి మరియు వివిధ రకాల చేపల స్టాకింగ్ డెన్సిటీ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.కుమారి భానోతు దివ్య యంగ్ ప్రొఫెషనల్ మాట్లాడుతూ బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టేటప్పుడు స్థల ఎంపిక గురించి ఫ్లాక్ తయారీ కోసం వాడే వివిధ రకాల ముడి పదార్థాలు గురించి, ఫ్లాక్ తయారీలో తీసుకోవలసిన మెలకువల గురించి, మేత యొక్క పోషక విలువలు మరియు మేత యాజమాన్యం గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు.అదేవిధంగా మత్స్య రైతులు ఖమ్మం జిల్లాలోని చేగోమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, లక్ష్మి ప్రియ సమీకృత వ్యవసాయ క్షేత్రం సిరిపురం రాణి సమీకృత కోళ్లు చేపల పెంపకం జుజ్జులరావుపేట మొదలగు క్షేత్రాలను ను మన తెలంగాణ మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎం. కార్తీక్ మత్స్య శాస్త్ర నిపుణులు మాట్లాడుతూ బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టడానికి కావలసిన నీటి నాణ్యత ప్రమాణాలు అయినటువంటి పీహెచ్, డీఓ (ప్రాణవాయువు), అమ్మోనియా, నైట్రైట్, నీటి కాటిన్యత మరియు ఆల్కలినిటీ మొదలగు నీటి నాణ్యత ప్రమాణాల సగటు మోతాదుల గురించి మరియు వాటి యొక్క మేనేజ్మెంట్ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ నుంచి వాటర్ శాంపుల్స్ కలెక్ట్ చేసి వారి స్వహస్తాలతో కిట్స్ ద్వారా వాటర్ క్వాలిటీ పారామీటర్స్ ను నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వరంగల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి సుమారు 25 మంది మత్స్యకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు బుధవారం ఖమ్మం కలెక్టర్ ప్రాంగణంలో ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఖమ్మం జిల్లా అధ్యక్షులుగాపాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర ముత్యం, కోశాధికారిగా చాపలమడుగు కోటేశ్వరరావు లు ఓటింగ్ ద్వారా గెలుపొందారు.ఈ ఎన్నికలో ఖమ్మం జిల్లాలోని 22 మంది తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొని ఓటు వేయడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మునగాల వెంకటరత్నం, గౌరవ సలహాదారులుగా పమ్మి రవి,మిమిక్రీ సుధాకర్, కాల్వ కట్ట జాన్, మేడ ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా పరకాల అజయ్, కొమ్ము రమేష్, మిమిక్రీ భద్ర, సహాయ కార్యదర్శిగా వెంకట్ నకిరేకంటి, మాచర్ల కృష్ణ, పిడియాల లక్ష్మణ్,ప్రచార కార్యదర్శిగా గోవింద గురవయ్య, మహిళా ప్రతినిధులుగా ఎంగల కుమారి,బీరెల్లి రమణ, కొండ్రు జ్యోతి, ముత్తమాల సునీత, కార్యవర్గ సభ్యులుగా బానోత్ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.







# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

- మాట్లాడండి ప్రాణాలను కాపాడండి
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10న నిర్వహించే 'ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం' సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా తల్లిదండ్రులు, యువతకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ ఏడాది "ఆత్మహత్యలపై దృక్పథాన్ని మార్చుకుందాం సంభాషణను ప్రారంభిద్దాం అనే అంతర్జాతీయ నినాదంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

**చిన్న కారణాలకే విపరీత నిర్ణయాలు ఆందోళనకరం:**
గతంలో తీవ్రమైన సంక్షోభాలు ఉన్నప్పుడే విపరీత నిర్ణయాలు తీసుకునేవారని, కానీ నేటి రోజుల్లో చిన్నపాటి కారణాలకే ప్రాణాలు తీసుకోవడం విచారకరమని డా. రామారావు పేర్కొన్నారు. మారుతున్న జీవనశైలిలో కనిపిస్తున్న ప్రధాన లోపాలను ఆయన విశ్లేషించారు.సహనం లోపించడం తక్షణ ఫలితాలు ఆశించడం, చిన్నపాటి ఆలస్యం లేదా నిరాశను భరించలేకపోవడం. సర్దుబాటు తత్వం తగ్గడం పరిస్థితులకు అనుగుణంగా మారే మానసిక దృక్పథం కొరవడటం.

**క్రీడలకు దూరం కావడం**
మైదానాల్లో ఆటలాడకపోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం తగ్గడం.డిజిటల్ అలవాట్లు, ఒత్తిళ్లు గ్యాడ్జెట్లకు అతుక్కుపోవడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య సంభాషణలు తగ్గి ఒంటరితనం పెరుగుతుండటం, ఆడంబరాల జీవనశైలి వల్ల ఆర్థిక ఒత్తిళ్లు పెరగడం.

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి:**
పిల్లలపై కేవలం మార్కులు, ర్యాంకుల ఒత్తిడి రుద్దకుండా వారిలో మానసిక స్థైర్యాన్ని, జీవన నైపుణ్యాలను పెంపొందించాలి.పిల్లలను నిత్యం మైదానాల్లో ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆటల ద్వారానే ఓటమిని ఎలా తట్టుకోవాలో తెలుస్తుంది.ఇంట్లో ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు గ్యాడ్జెట్లు పక్కనపెట్టి పిల్లల భావోద్వేగాలను, సమస్యలను ఓపికగా వినాలి.

**ఉచిత మానసిక సహాయం కోసం 'టెలి-మానస్':**
మానసిక ఆందోళన, నిరాశ లేదా ఆత్మహత్య ఆలోచనలు ఉన్నవారు భయపడకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెల్ప్‌లైన్ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

**టోల్ ఫ్రీ నంబర్లు**
14416 లేదా 1800-89-14416 (24 గంటలూ అందుబాటులో ఉంటాయి).స్థానిక సేవలు: ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మానసిక వైద్య విభాగంలోనూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి.ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదని, ధైర్యంగా కష్టాలను ఎదుర్కొనేందుకు కుటుంబం, సమాజం బాధితులకు తోడుగా నిలవాలని డా.రామారావు కోరారు.

## జల్లిపల్లిలో వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ
- డప్పుచప్పళ్లతో మార్మోగిన గ్రామ వీధులు
- వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు పొట్ల కిరణ్ కుమార్
- భక్తులకు ఏర్పాట్లు చేసిన గ్రామ సర్పంచ్. ఎనపర్తి రవి



**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి సెప్టెంబర్ 09:** మండలంలోని జల్లిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల నాయకులు.పొట్ల కిరణ్. కిరణ్ పాల్గొని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా గ్రామ సర్పంచ్.ఏనపర్తి రవి పండుగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బోనాల వేడుకలు కన్నులపండువగా సాగాయి.భక్తి, సంప్రదాయం, గ్రామీణ ఐక్యతకు ప్రతీకగా జల్లిపల్లిలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వైభవంగా జరిగింది.భద్రకాళి, లతా. నవిత,లక్ష్మి , దడిదల అశోక్, దడిదల వెంకన,వీరాస్వామి,ఉపేందర్, మస్తాన్,రామాంజనేయులు,లక్మయ్య,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పొదిల దేవేంద్రనాథ్ చిత్రపటానికి ఘన నివాళి

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



**ముదిగొండ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్ వారి తండ్రి పొదిల దేవేంద్ర నాథ్ దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పొదిల దేవేందర్ నాథ్ కి బిఆర్ఎస్ పార్టీ ఘన నివాళి



**ముదిగొండ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో కలిసి ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో పొదిల రవి కుమార్ తండ్రి పొదిల దేవేంద్రనాథ్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులని ఖమ్మం జిల్లా మరియు ముదిగొండ మండల నాయకులతో కలిసి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పగడాల నాగరాజు, బెల్లం వేణు,బచ్చు విజయ్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల నాయకులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్, బత్తుల వెంకట్రావు, ఎర్ర వెంకన్న, బండ్ల వాసు , తోట ధర్మ,మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు, చెరుకుపల్లి భిక్షం, కోడె బాబు,దానియాకుల వీరస్వామి, నాగార్జున, మల్లెపల్లి శంకర్, ఎస్కే లాల్,పాపారావు, ఖానా పురం మాజీ సర్పంచ్ , నాగేశ్వరావు,ప్రసాద్, రామారావు, సురేష్,అశోక్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**ముదిగొండ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )** చిరుమర్రి గ్రామంలో సామినేని చలపతిరావు ఇంటి నుండి పంచాయతీ రోడ్డు వరకు మరియు స్వామిని నాగేష్ ఇంటి నుండి ఉపేందర్ ఇంటి వరకు మొత్తం అందాజా ఆరు లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిధుల నుండి సీసీ రోడ్డుని పోయాలని గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ సామినేని రాంబాబు, ఉప సర్పంచ్ మోర రామకృష్ణ, పాలకవర్గ సభ్యులు సామినేని చలమయ్య, కోలేటి ఉపేందర్రావు, శాఖ కార్యదర్శులు సామినేని రామయ్య, గండు ఉపేందర్, గ్రామ పెద్దలు బండి శేఖర్, సామినేని మంగయ్య, నాగయ్య సత్యం, మాజీ సర్పంచ్ ఇనప బాబు, టిఆర్ఎస్ నాయకులు సామినేని నాగేష్, పెద్దలు ఉన్నాం కోటేశ్వరరావు, మల్లెల నాగేశ్వరరావు, పల్లపాటి లాలయ్య, చావగాని మాధవరావు, సామినేని బాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గౌడ కార్మికులకు ఆర్థిక సాయం, ఉచిత వైద్యం

- డా. రాజశేఖర్ గౌడ్ సేవలకు కామాంచికల్ గౌడ సంఘం కృతజ్ఞతలు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** కామాంచికల్‌లో నిర్వహించిన శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన జాగృతి హాస్పిటల్ డా. రాజశేఖర్ గౌడ్‌కు కామాంచికల్ గౌడ సంఘం నాయకులు, సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తాటి చెట్టు నుంచి జారిపడి గాయపడిన జలగం ఉపేందర్ గౌడ్, ఆలూరి యాళ్ల గౌడ్లకు జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.అంతేకాకుండా, గాయపడిన వారికి జాగృతి హాస్పిటల్‌లో ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా వైద్య చికిత్స అందించి డా. రాజశేఖర్ గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. రాజశేఖర్ గౌడ్ సేవలను వారు అభినందించారు. ఆయన సేవాభావానికి కామాంచికల్ గౌడ సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## షాద్ నగర్ ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డి కుట్ర ఆరోపణలపై కేసు నమోదు చేయాలి

- పోలీస్ స్టేషన్ లో బీఆర్ ఎస్ నాయకుల ఫిర్యాదు



**బోనకల్,సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు ఫిర్యాదులో పేర్కొన్న ఇతరులపై బీఎన్ ఎస్ –2023లోని సంబంధిత సెక్షన్లతో పాటు సెక్షన్ 61 కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ ఎస్ మండల నాయకులు బుధవారం బోనకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బీఆర్ ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు పారా ప్రసాద్ ఫిర్యాదును పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుట్రలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపులకు పోలీసు వ్యవస్థను వేదికగా మార్చకుండా, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. "అధికారం శాశ్వతం కాదు.. చట్టం, ప్రజాస్వామ్యం శాశ్వతం. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎవరైనా కుట్రలకు పాల్పడితే ప్రజల ముందు జవాబు చెప్పాల్సిందే" అంటూ బీఆర్ ఎస్ నాయకులు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు, కొనకంచి నాగరాజు, కాటేపల్లి రాజశేఖర్, ఎంగల కనకయ్య, గొల్లమందల రాజారావు, తేళ్లూరి రమేష్, గంగుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదిల దేవేంద్రనాథ్ కి ఘన నివాళి

- మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్



**ముదిగొండ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలం ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్ వారి తండ్రి పొదిల దేవేంద్రనాథ్ దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల మాజీ సొసైటీ చైర్మన్ సామినేని శంభయ్య, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తిరుమల శెట్టి సాయి అన్వేష్, ముదిగొండ మండల మైనార్టీ సెల్ నాయకులు ఎస్ డి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని బుధవారం ఘనంగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా తెలం గాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోషించిన వీరోచిత పాత్రను పలువురు గౌడ సంఘం నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరుగాని వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు బోడపట్ల వెంకన్న, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , బుడుగు శ్రీనివాస్ గౌడ్ పోతగాని కృష్ణారావు బండి నాగేష్ , గండి రవి, అంతుల లక్ష్మీనారాయణ , గౌడ సంఘం పెద్దలు గడిపల్లి ఉపేందర్ పల్లె నరసింహారావు, వ్యాసారపు రాములు బోయిన పల్లి శ్రీను మొక్క మల్లయ్య, 150 మంది గౌడ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన పీఎం శ్రీ మడుపల్లి పూర్వ విద్యార్థి పొదిలి పూజితకు ఘన సన్మానం




**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ మడుపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం తోట నరసింహారావు ఆధ్వర్యంలో ఇటీవల రిలీజైన నీట్ కౌన్సిలింగ్ రిజల్ట్స్ లో సిద్దిపేట మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థిని పొదిలి పూజిత తల్లిదండ్రులు పొ దిలి మురళి రాధిక లను బుధవారం ఘనంగా సన్మానించారు .పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి పాఠశాలలో పదవ తరగతిలో 9.3 జిపిఏ తో ఇంటర్మీడియట్ లో 967/1000 మార్కులు సాధించి .ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షలో 387 మార్కుల తో మెడిసిన్ సీట్ ను ఎంతో కష్టపడి, కృషితో, పట్టుదలతో అద్భుతమైన విజయాన్ని పూజిత సొంతం చేసుకుందని, తద్వారా మడుపల్లి పాఠశాల పూర్వ విద్యార్థిగా మడుపల్లి పాఠశాల ఘనతను చాటి చెప్పిందని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కొనియాడారు.పూజతో తండ్రి పొదిలి మురళి మాట్లాడుతూపాఠశాల విద్య పూర్తయిన తర్వాత కూడా ఉపాధ్యాయులు తమ కుమార్తె కు కావలసిన గైడెన్స్ ను, కౌన్సిలింగ్ ఇచ్చి, తద్వారా ఈ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఉపాధ్యాయుల కృషిని, బాధ్యతను ఆయన కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా జిల్లాలోనే కాక రాష్ట్రస్థాయిలో కూడా మంచిగా రాణిస్తున్న మడుపల్లి పాఠశాలలో ఇలాంటి ఉపాధ్యా యులు ఉండడం మడుపల్లి గ్రామానికి ఎంతో అదృష్టమని.. తమ కుమార్తెను గుర్తుంచుకొని మరి అభినందించిన మడుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మురళి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గురుకుల పాఠశాలలో విషాదం

- ఉదయం 6 గంటలకే విద్యార్థి మృతి!
- వ్యాయామం చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిన 8వ తరగతి విద్యార్థి సాత్విక్
- కాకరవాయి గ్రామానికి చెందిన సలిగంటి హరీష్, ప్రియాంకల కుమారుడు మృతి
- కొడుకు మృతితో కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు
- గురుకుల పాఠశాలల నిర్వహణపై విద్యార్థి సంఘాల ఆగ్రహం






**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 9:** ఉదయం ఆరు గంటలకే గురుకుల పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. రోజువారీ వ్యాయామంలో భాగంగా మైదానంలో వ్యాయామం చేస్తున్న 8వ తరగతి విద్యార్థి సాత్విక్ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. ఉదయం వరకు తమ కుమారుడు ఆరోగ్యంగా ఉన్నాడని భావించిన తల్లిదండ్రులకు కొద్దిసేపటికే అతడు మృతి చెందాడనే వార్త తెలియడంతో వారి గుండెలు పగిలిపోయాయి. రఘునాథపాలెం మండలంలోని బాలుర బీసీ గురుకుల పాఠశాలలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన సలిగంటి హరీష్, ప్రియాంక దంపతుల కుమారుడు గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గురుకుల పాఠశాలలోనే వ్యాయామం చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు.వెంటనే పాఠశాల సిబ్బంది విద్యార్థిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి విద్యార్థి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు సమాచారం. వ్యాయామ సమయంలో విద్యార్థి అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించినట్లు తెలిసింది.కుమారుడి మృతి విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. తమ కుమారుడు విగత జీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని సైతం కలచివేశాయి.విద్యార్థి మృతదేహానికి అవసరమైన వైద్యపరమైన ప్రక్రియలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులు విద్యార్థి నేత్రాలను దానం చేశారు. అనంతరం మృతదేహాన్ని కాకరవాయి గ్రామానికి తీసుకురాగా, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, బంధువులు తరలివచ్చి నివాళులర్పించారు. చిన్న వయసులోనే విద్యార్థి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు..

### గురుకులాల నిర్వహణపై ప్రశ్నలు.

ఈ ఘటనతో జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వ్యాయామం, క్రీడల సమయంలో విద్యార్థులకు అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ వైద్యం అందించే ఏర్పాట్లు ఉన్నాయా? విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారా? అనే ప్రశ్నలు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుంచి వినిపిస్తున్నాయి.గురుకుల పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థుల భద్రత విషయంలో నిర్ల క్ష్యం లేకుండా రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరాయి.మరో కు టుంబానికి ఇలాంటి కన్నీటి పరిస్థితి రాకుండా గురుకులాల్లో విద్యార్థుల ఆ రోగ్యం, భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

### సాత్విక్ కుటుంబానికి ప్రభుత్వ సాయం

రఘునాథపాలెం మండలంలోని బీసీ గురుకుల పాఠశాలలో మృతి చెందిన కాకరవాయి గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థి సాత్విక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న వెంటనే అధికారులు స్పందించి మృతుడి కుటుంబానికి రూ.1.20 లక్షల తక్షణ ఆర్థిక సాయం అందించారు. అలాగే పొంగులేటి రాఘవ, పీఎస్ఆర్ ట్రస్ట్ తరఫున దహన సంస్కారాల కోసం రూ.10 వేల సాయం అందించారు. మృత విద్యార్థి కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ విధానంలోనైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్థానిక నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఘటనపై మంత్రి విచారం వ్యక్తం చేసి, మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## పెట్టుబడిదారియుజం పతనం సోషలిజం అజేయం

- ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుల అవసరం మరింత పెరిగింది
- సిపిఐ(ఎం) మాజీ శాసన సభాపక్ష నేత కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి
- పెట్టుబడిదారీ విధానాల వల్ల పెరుగుతున్న అసమానతలకు సోషలిజమే ప్రత్యామ్నాయం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, రైతు – కార్మిక సమస్యలు, సామాన్య ప్రజలపై పడుతున్న భారాలు సమాజాన్ని ఆలోచింపజేస్తున్నాయని సీపీఐ(ఎం) మాజీ శాసనసభాపక్ష నేత కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి అన్నారు.ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం అనుముల రాంరెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పాలేరు డివిజన్ వర్క్ షాప్ నకు ముఖ్య అతిథిగా సిపిఐ(ఎం) మాజీ శాసన సభాపక్ష నేత జూలకంటి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిజం అంటే కేవలం ఒక రాజకీయ సిద్ధాంతం మాత్రమే కాదని, శ్రమజీవుల హక్కుల కోసం, సమానత్వం కోసం, దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం జరిగే నిరంతర పోరాటమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతున్న ఈ సమయంలో సోషలిజం ఆవశ్యకతను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు.పేదలు, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల సమస్యలపై నిస్వార్థంగా పోరాడే శక్తి కమ్యూనిస్టు ఉద్యమానిదేనని చెప్పారు. ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం పరిరక్షణకు కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానంపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని, ప్రత్యామ్నాయ ప్రజా అనుకూల విధానాల కోసం ప్రజలు చూస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కమ్యూనిస్టు భావజాలానికి, ప్రజా ఉద్యమాలకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు కమ్యూనిజం, సోషలిజం సూత్రాలను అర్థం చేసుకొని ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని,వారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నవంబర్ 15వ తేదీన నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు మహాసభలకు ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ప్రజల కోసం నిరంతరం పనిచేసే కమ్యూనిస్టు ఉద్యమానికి భవిష్యత్తులో మరింత ఆదరణ లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,మాదినేని రమేష్,యర్రా శ్రీనివాసరావు,బుగ్గవీటి సరళ,సుమతి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్,నవ తెలంగాణ రీజినల్ మేనేజర్ సయ్యద్ జావేద్,మండల కార్యదర్శులు కొమ్ము శ్రీను,వడ్లమూడి నాగేశ్వరరావు, తోటకూరి రాజు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ - ఖమ్మం జిల్లా శాఖ

- **జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ఖమ్మం జిల్లా శాఖకు సంబంధించి తదుపరి జిల్లా మేనేజింగ్ కమిటీ ఏర్పాటు కోసం సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుల ఎ. శ్రీనివాస్, ముఖ్య ప్రణాళికాధికారి ని ఎన్నికల అధికారిగా నియమించడం జరిగింది.ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 9 నుండి 14వ తేదీ వరకు తహశీల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మునిసిపల్ కమీషనర్, జిల్లా కలెక్టరేట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఖమ్మం జిల్లా శాఖ కార్యాలయములలోని నోటిసు బోర్డుపై ఓటర్ల జాబితా ప్రదర్శించబడుతుంది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు లేదా సవరణలకు సంబంధించిన అభ్యర్థనలు సెప్టెంబర్ 15,2026 వరకు ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయము, రూమ్ నం F-27, ఐ డి ఓ సి , ఖమ్మం నందు స్వీకరించబడతాయి.అనంతరం రాష్ట్ర శాఖ పరిశీలన, ఆమోదం కోసం అప్పీళ్లను సెప్టెంబర్ 16న సమర్పిస్తారు.తుది ఓటర్ల జాబితా ఎన్నికల నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 19, 2026న ప్రకటించడం జరుగును.ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సెప్టెంబర్ 24, 2026న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయాలి. ప్రతి నామినేషన్‌కు ఇద్దరు అర్హత కలిగిన సభ్యులు ప్రతిపాదకులు మద్దతుదారులుగా ఉండాలి.ప్రతి నామినేషన్ కు రూ.10,000 తిరిగి చెల్లించబడని డిపాజిట్గా చెల్లించాలి.నామినేషన్ల పరిశీలన సెప్టెంబర్ 25న,నామినేషన్ల ఉపసంహరణ సెప్టెంబర్ 26న నిర్వహించబడుతుంది. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు తుది పోటీదారుల జాబితాను ప్రకటించడం జరుగును. ఎన్నికలు అవసరమైన పక్షంలో అక్టోబర్ 4, 2026న ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఓట్ల లెక్కింపు అదే రోజు సాయంత్రం 4.00 గంటల నుండి ప్రారంభమవుతుంది. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం అదే రోజున ఫలితాలను ప్రకటించి, జిల్లా శాఖ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంతో పాటు చైర్మన్, వైస్-చైర్మన్, కోశాధికారి,రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుని ఎన్నిక / ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుంది.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులు, అర్హత కలిగిన ఓటర్లు,ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు పై షెడ్యూల్‌ను గమనించి, నిర్ణీత తేదీలలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

## తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలి

- **ఆత్మ శిక్షణ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు**




**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటల వైపు దృష్టిసారించాలని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు సూచించారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతులు వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు అందించే సూచనలు, సలహాలను పాటిస్తే పంటల్లో మెరుగైన దిగుబడులతో పాటు ఆదాయం పొందవచ్చని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) ఇమ్మడి వాణిశ్రీ మాట్లాడుతూ... రైతులు అధిక మోతాదులో రసాయన ఎరువులు వినియోగించకుండా, పంటకు అవసరమైన సిఫారసు మేరకే వాడాలని సూచించారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ, జీవ ఎరువులను సమతుల్యంగా వినియోగించడం ద్వారా నేల సారం, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి పంటల ఉత్పత్తి, నాణ్యత మెరుగుపడతాయని తెలిపారు.పట్టు పరిశ్రమ సంయుక్త సంచాలకులు ఏ. అనసూయ మాట్లాడుతూ... రైతులు పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పామ్ ఆయిల్ సాగు విధానం, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై రైతులకు అవగాహన కల్పించారు. పామ్ ఆయిల్ సాగుతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశముందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ, సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, ఇనపనూరి వసంతకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగినేని నాగసాయి, ఏడుకొండల బాలకృష్ణ, తానేటి సింధూర్, కూతాటి శైలజ, కూరెళ్ల వంశీకృష్ణసాయి,రైతులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

- **రైతులు పత్రాలు, భూమి హద్దులు చూపించి సహకరించాలి**
- **జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** భూముల రీ-సర్వే పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని తాటిగూడెం రెవిన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావుతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ పరికరాల సహాయంతో భూములను కొలుస్తున్న విధానం, హద్దులను గుర్తిస్తున్న ప్రక్రియను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్న రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించి, వాటిని సంబంధిత భూ రికార్డులతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాటిగూడెం రెవిన్యూ పరిధిలో మొత్తం 660 ఎకరాల్లో రీ-సర్వే చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం సర్వే నంబర్లు 17 నుంచి 21 వరకు 35 ఎకరాల్లో పనులు కొనసాగుతున్నట్లు అధికారులు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులతో సరిపోల్చాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. సర్వేలో ఎలాంటి జాప్యం లేకుండా సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. భవిష్యత్ లో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని స్పష్టం చేశారు.రీ-సర్వే సందర్భంగా రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర అందుబాటులో ఉన్న భూ రికార్డులనుసర్వే అధికారులకు అందించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. క్షేత్రస్థాయిలో తమ భూముల వాస్తవ హద్దులను సర్వే బృందాలకు చూపించి సహకరించాలని సూచించారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తాటిగూడెం అనంతరం రాజుపాలెం రెవిన్యూ పరిధిలోనూ రీ-సర్వే నిర్వహించాలని రైతులు జాయింట్ కలెక్టర్ ను కోరారు. తాటిగూడెం, రాజుపాలెం రెవిన్యూ గ్రామాల్లో రైతుల భూములు పక్కపక్కనే సరిహద్దుల్లో ఉన్నందున ఈ ప్రాంతంలోనూ సర్వే చేపడితే భూ హద్దులు స్పష్టమవుతాయని వివరించారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ తాటిగూడెం రీ-సర్వే పూర్తికాగానే రాజుపాలెం రెవిన్యూలో రీ-సర్వే కొనసాగేలా నోటిఫికేషన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.రీ-సర్వే పూర్తయిన అనంతరం భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలు మరింత స్పష్టంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని శ్రీనివాసరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ వెన్నపూస వెంకటరెడ్డి, సర్వేయర్ కె. రాజశేఖర్, జీపీవోలు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రవి, రైతులు వెన్నపూస నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, బూసుపల్లి శ్రీనివాసరెడ్డి, రాంబాబురెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల జాతర వేడుకలు

- **కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి**



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** మండల కేంద్రం కూసుమంచి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు, ప్రధానంగా మహిళలు వేకువ జాము నుంచే ఉపవాసాలు పాటించడంతో నిండు పండగ వాతావరణం నెలకొంది. పిల్లలు, మహిళలు స్నానాలు ఆచరించి, నూతన దుస్తులు ధరించి, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. డప్పు, బ్యాండ్ మేళ్ల తాళాల దరువుల మధ్య, డీజే పాటలకు కేరింతలు కొడుతూ యువత నృత్యాలు చేస్తూ దారి పొడవునా ఉత్సాహభరితంగా సందడి చేశారు. సాంప్రదాయ పద్ధతిలో మహిళలు నెత్తిపై బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లి ఆలయముకు చేరుకున్నారు. ఆలయములో పసుపు కుంకుమలతో ముత్యాలమ్మ తల్లిని పూజించి, నారికేలాలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలమ్మ తల్లి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించారు. తాము పిల్లాపాపలతో ఆయురారోగ్యాలు కలిగి, అష్టైశర్యాలతో విరజిల్లుతూ, సుఖ సంతోషాలతో నిండి, పాడిపంటలు కలగాలని తమ కోర్కెలు మొక్కుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి కోళ్లు, గొర్రెలు, మేకలు బలిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ ( మాదిగ ) కుల పెద్దలు, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావ్, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, కుల పెద్దలు నలగాటి బాలయ్య, గోపి రవి ( లచ్చయ్య ), కనకం అక్కులయ్య, కొండ మహిపాల్, గోవిందు లచ్చయ్య, కనకం మైసయ్య, కనకం రామారావు, గోవిందు వెంకన్న, ఎల్లయ్య, విజయ్ పాల్, గద్దయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలతో చెరువులను నింపాలి, పంటలను కాపాడాలి

- **సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు**

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎలి నినో ప్రభావం వలన ఈ ఖరీఫ్ సీజన్ లో అనుకున్న మోతాదులో వానలు కురవటం లేదని, వర్షాభావ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతులు వేసిన పంటలకు పశువులకు ప్రజలకు త్రాగునీటికి ఎద్దడి లేకుండా సాగర్ జలాలు విడుదల చేసి చెరువులను కుంటలను నింపాలని సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి దివంగత సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం అనుకున్న స్థాయిలో వర్షాలు కురవక పోవటం వలన పొలాలలో గల బోర్లు ఎండిపోతున్నాయని భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వం సాగర్ జలాల ద్వారా చెరువులను, కుంటలను నింపాలని అన్నారు.వర్షాలు కురవని వాతావరణ శాఖ ముందస్తు సమాచారం మేరకు నీటి ఆధారం లేని పొలాల రైతులు పంటలు వేయలేదని అన్నారు.ఈ సంవత్సరం వరి పంట నీటి ఆధారం కలిగిన బోర్లు కింద మాత్రమే నాట్లు వేశారని రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా ఉండేందుకు వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వరి పంట చాలా తక్కువగా పండే అవకాశం ఉందని నాట్లు వేసిన వరి పంట పండేందుకు సాగర్ జలాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మెట్ట భూములలో రైతులు మొక్కజొన్న పత్తి మిర్చి మునగ బొప్పాయి తదితర పంటలకు బోర్లు సహకరించడం లేదని రైతుల వాపోతున్నట్లు తెలిపారు. రైతులు వేసిన పంటలు కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే సాగర్ జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,గామాసు జోగయ్య, దూదిగం బసవయ్య, షేక్ నాగుల్ మీరా, షేక్ లాల్ సాహెబ్, నాగులవంచ వెంకట రామయ్య, నక్కా పుల్లారావు పాల్గొన్నారు.

